క్లుప్తంగా

ఇంటర్ పరీక్షలకు 47 మంది గైర్హాజరు

పుంగనూరు: ఇంటర్మీడియెట్ తొలి సంవత్స రం పరీక్షలకు 47 మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. శనివారం పట్టణంలోని మూడు సెంట ర్లలో పరీక్షలు జరిగాయి. మొత్తం 838 మంది పరీ క్షలు రాయాల్సి ఉండగా 47 మంది హాజ రుకా లేదు. పర్యవేక్షణాధికారులుగా రెడ్డెప్ప, కమ లాకర్, విజయకుమారి వ్యవహరించారు.

29న మున్సిపల్ సమావేశం

పుంగనూరు: మున్సిపాలిటీ సర్వసభ్య సమా వేశం ఈనెల 29న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సాధారణ సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చ ర్చించడంతో పాటు వేసవిలో తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకునే విషయమై చర్చి స్తామన్నారు. సమావేశానికి సభ్యులు, అధికా రులు తప్పక హాజరుకావాలని కోరారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత తప్పనిసరి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

సోమల: విద్యార్థులకు అందజేస్తున్న మధ్యా హ్న భోజనంలో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని.. మెనూ పాటించాలని ఎంఈఓ కేశవపిళ్లై అన్నారు. శనివారం మండల కేంద్రం సమీపంలోని హరి జనవాడ ప్రాథమిక పాఠశాలను తని ఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.

ఘనంగా మహాచండీ హోమం

రామకుప్పం: మండలంలోని ఉన్సిగానిపల్లెలో వెలసిన శ్రీప్రసన్న తిమ్మరాయస్వామి ఆలయం లో శనివారం మహా చండీ హోమం నిర్వహిం చారు. హోమ పూజల్లో దంపతులు కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. కుప్పం రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

పలమనేరు: బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాల యాల్లో 2023–24 సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడి గించినట్లు స్థానిక కళాశాల ప్రిన్సిపల్ పద్మజ తెలి పారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం


శ్రీనివాసులు, చెన్నకేశవులు

పెద్దపంజాణి: యూటీఎఫ్ మండలశాఖ నూత న కార్యవర్గాన్ని శని వారం రాయ లపేట ఎంపీపీ పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.శ్రీని వాసులు, ప్రధాన కార్యదర్శిగా టి.చెన్నకేశవులు, కోశాధికారిగా రామచంద్ర ఎన్నికయ్యారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం వీ రమణ, శ్రీనివాసులరెడ్డి, గీత, రాజ, వేమచం ద్రారెడ్డి, గోపాలకృష్ణ, కవిత, బాలాజి, సబ్బీర్, వెంకటేష్ పాల్గొన్నారు.

రేపు పూర్వ విద్యార్థులతో సమావేశం

పలమనేరు: పట్టణంలోని శ్రీవరచెన్నారెడ్డి ప్రభు త్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులతో నాక్‌పీర్ బృందం సోమవారం సమావేశం కానుందని పూ ర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బాలాజీయా దవ్, కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొని కళాశాల అభి వృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు.

నాడు–నేడు పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎంఈఓ

పలమనేరు: మండలంలో రెండో విడత నాడు– నేడు మనబడిలో ఎంపికైన పాఠశాలలో పనులకు వేగవంతం చేయాలని ఎంఈఓ లీలారాణి హెచ్ ఎంలను ఆదేశించారు. పట్టణంలోని గంటావూరు ఎంపీపీ పాఠశాలలో జరుగుతున్న పనులను శని వారం ఆమె పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు.

బాపనయ్యకు నివాళి


నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

పలమనేరు: గుంటూరు బాపనయ్య వర్ధంతిని స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయం లో ఆ సంఘ నాయకులు శనివారం నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తన సొంత గ్రామమైన నాగాయలంకలో కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని సంఘం జిల్లా కార్యదర్శి ఓబుల్‌రాజు తెలిపారు. ఈశ్వర్, గుర్రం సుబ్రమ ణ్యం పాల్గొన్నారు.

ఆసరాతో ఆర్థిక భరోసా


సదుం: జోగివారిపల్లెలో హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు, నాయకులు


పులిచెర్లలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

- ఆసరా మూడో విడత నిధులు మంజూరుపై హర్షం
- వాడవాడలా మహిళల సంబరాలు
- సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

సదుం: వైఎస్సార్ ఆసర పథకం మూడో విడత నిధులు మంజూరు కావడంతో మండలంలోని చెరుకువారిపల్లె, జోగివారిపల్లె గ్రామాల్లోని లబ్ధి దారులు శనివారం సంబరాలు చేసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని ప్రత్య క్షంగా వీక్షించారు. మహిళలకు పలు సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్న ఘనత సీఎంకు దక్కిందని సర్పంచ్‌లు ఐశ్వర్య, అనితాకుమారి తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ రమేష్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి పాల్గొ న్నారు.


సోమల: మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణంరెడ్డి

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు

సోమల: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణంరెడ్డి అన్నారు. వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులతో పొదలగుంట పల్లె సచివాలయంలో శనివారం సమావేశం నిర్వ హించారు. ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాం, మాజీ ఎంపీ టీసీ రంగనాయకులు, మాజీ సర్పంచ్ వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

రుణపడి ఉంటాం

పులిచెర్ల(కల్లూరు): మహిళలకు అండగా ఉంటున్న ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని స్వయం సహా యక సంఘం సభ్యులు అన్నారు. శనివారం పులిచె ర్లలో వైఎస్ జగన్ చిత్రపటానికి సర్పంచ్ రాణెమ్మతో కలిసి పాలాభిషేకం చేశారు. మండలం లో 963 సంఘాల్లోని 8444 మంది సభ్యులకు రూ.11.75 కోట్ల రుణ మాఫీని నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. ఏపీఎం చంద్రమోహన్, సీసీలు తేజోవతి, వాహిద్ పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండలంలో 583 సంఘాల్లోని 5056 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.5.60 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి తెలి పారు. శనివారం చిచ్చిలివారిపల్లె గ్రామ సచివాల యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఏపీఎం బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ ఇబ్రహీంఖాన్, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

పెద్దపంజాణి: గర్భిణులు, ఐదేళ్లలోపు పిల్లలకు సకా లంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి తెలిపారు. శనివారం పెద్దపంజాణి ఆరోగ్య కేంద్రం పరిధిలోని గడ్డంవా రిపల్లె, శ్రీరామాపురం, చిన్నేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వ్యాధి నిరోధక టీకాల కేంద్రాలను ఆయన పరిశీలించారు. టీకాల వల్ల కలిగే ఉపయో గాలను గ్రామస్తులకు తెలియజేశారు. వైద్యాధికారి మురళీకృష్ణ, సీహెచ్‌ఓ కరుణాకర్ పాల్గొన్నారు.


టీకా కేంద్రాన్ని పరిశీలిస్తున్న రమేష్‌రెడ్డి

ఎన్‌ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక


రొంపిచెర్ల: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ హసన్‌బాషా


స్పందన మౌనిక మంజునాథ్

శాంతిపురం: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్)కు రాళ్లబూదుగూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్ స్పందన ఎంపికైనట్లు హెచ్ ఎం వనజాక్షి తెలిపారు. గొల్లపల్లెకు చెందిన సుబ్ర మణ్యం కుమార్తె వందన 8వ తరగతి చదువుతోంద న్నారు. విద్యార్థిని నాలుగేళ్ల పాటు ఏటా రూ.12 వేల చొప్పున స్కాలర్‌షిప్ పొందుతుందని చెప్పారు. విద్యార్థిని, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

సోమల: ఎన్‌ఎంఎంఎస్‌కు కందూరు ఉన్నత పాఠ శాల 8వ తరగతి విద్యార్థిని మౌనిక ఎంపికైనట్లు హెచ్‌ఎం హరినాథరెడ్డి తెలిపారు. విద్యార్థినిని తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ గాలి సురేష్, ఎంపీపీ ఈశ్వ రయ్య, సర్పంచ్ మసూద్ అభినందించారు.

రొంపిచెర్లలో ఐదుగురి ఎంపిక

రొంపిచెర్ల: స్థానిక ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఎంఈఓ హసన్‌బాషా తెలిపారు. 8వ తరగతి విద్యా ర్థులు ప్రసాద్, రాంచరణ్, మహ్మద్ హతిక, రోషిత, సయ్యద్‌బాషాను ఎంఈఓ అభినందించారు. ఇన్‌చా ర్జి ప్రిన్సిపల్ లక్ష్మి, మీనాక్షి, ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

పుదిపట్ల విద్యార్థుల ప్రతిభ

చౌడేపల్లె: జాతీయ స్కాలర్‌షిప్‌నకు పుదిపట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏడుగురు ఎంపికైనట్లు ఎం ఈఓ కేశవరెడ్డి తెలిపారు. వీరిలో 9వ తరగతి విద్యా ర్థులు పూజిత, జశ్విత, సతీష్, పూర్ణశేఖర్, చైతన్యకు మార్, మనోజ్‌కుమార్, అంజలి ఉన్నారు. వీరికి ఏటా రూ.12 వేల చొప్పున స్కాల్‌షిప్ అందుతుం దని తెలిపారు. ఎంఈఓతో పాటు హెచ్‌ఎం పద్మజ విద్యార్థులను అభినందించారు.

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో ఎనిమిదో తరగతి చదువుతున్న మంజునాథ్ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు


జగనన్న కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

పులిచెర్ల(కల్లూరు): జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇం టికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేం ద్రనాథరెడ్డి అన్నారు. మండలంలోని ఆరు సచివా లయాల పరిధిలోని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో శనివారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చి వారి మన్ననలు పొందాలని సూచించారు. పార్టీ గెలుపునకు సైనికుల్లా పని చేయాలన్నారు. రాష్ట్ర మరింత అభివృద్ధి చెందాల న్నా.. పథకాలు కొనసాగాలన్నా వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి సీఎంగా ఉండాలన్నారు. అనంతరం జగనన్న కిట్లను పంపిణీ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి పీఏ ముని తుకారాం, ముర్వత్‌బాషా, రెడ్డీశ్వరరెడ్డి, విరూపాక్షి జయచంద్రారెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, నాథముని రెడ్డి, నాగరాజ ప్రసాద్, ప్రసాద్, రాఘవరెడ్డి, గోవిం దరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన


వివిధ ఆహారాల్లోని పోషకాలను వివరిస్తున్న సీడీపీఓ

శాంతిపురం: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లలు, గర్భిణులకు పోషకాహార లోపం రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ అరుణశ్రీ అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్ర మంలో భాగంగా శనివారం గుండిశెట్టిపల్లె అంగన్ వాడీ కేంద్రంలో వర్కర్లు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సరైన పోషణ లేని వారిని గుర్తించి వారి పోషణ స్థాయిలను మెరుగుప రచాలని చెప్పారు. పిల్లలకు పాలు, గుడ్డు, ఆకు కూరలు, డ్రై ఫ్రూట్స్ వంటివి అందేలా చూడాల న్నారు. వివిధ ఆహార పదార్థాలతో శరీరానికి లభిం చే పోషకాలను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ దిల్షాద్ బేగం, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

కస్తూర్బా స్కూల్‌లో ప్రవేశాలు

గుడుపల్లె: స్థానిక కస్తూర్బా బాలికల పాఠశా లలో 6వ తరగతి, ఇంటర్ కోర్సుల్లో చేరేందుకు ఏప్రిల్ 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపల్ మాధవిలత తెలిపారు. 2023–24 సంవత్సరానికి గాను 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎంఈసీ గ్రూపులో 40 సీట్లను భర్తీ చేస్తామన్నారు.

సంగ్రామ పాదయాత్ర ప్రారంభం


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఎస్పీ నేతలు

రామకుప్పం: ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ అవలంభిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ మండలంలోని గడ్డూరు గ్రామంలో శనివారం ఎంఎస్పీ నేతలు మాదిగల సంగ్రామ పాదయా త్రను ప్రారంభించారు. ఎంఎస్పీ పార్టీ వ్యవ స్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంగ్రామ పాదయాత్ర చేస్తున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఇంటింటికి కరపత్రాలు పం చుతూ పాదయాత్రను కొనసాగించారు. పార్టీ నేతలు పాపన్న, సుబ్బన్న, దేవరాజ్ మాదిగ, రాజ్‌కుమార్ మాదిగ, గోవిందప్ప, ఉదయ్‌కు మార్ పాల్గొన్నారు.

వేడుకగా పుష్పపల్లకి సేవ


పుష్ప పల్లకిపై విహరిస్తున్న స్వామివారు

చౌడేపల్లె: మండలంలోని బిల్లేరు గ్రామంలో పుష్పపల్లకి సేవ శుక్రవారం రాత్రి వేడుకగా జరి గింది. సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తులను పుష్ప పల్లకిపై కొలువుదీర్చి మేళతాళాల నడుమ గ్రామంలో ఊరేగించారు. గ్రామస్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

రేపటి నుంచి గృహసారథులతో సమావేశం

చౌడేపల్లె: సచివాలయ కన్వీనర్లు, గృహసార థులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో ఈనెల 27, 28 తేదీల్లో సమావేశం నిర్వహి స్తున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారం తెలిపారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి హాజరవుతారన్నారు. ఈనెల 27న ఏ.కొత్తకోట సచివాలయం, దుర్గసము ద్రం, చారాల, ఆమినిగుంట, చౌడేపల్లె, వెంగళ పల్లె, కొండామర్రి, గడ్డంవారిపల్లె, పరికిదొనలో సమావేశాలు జరుగుతాయని వివరించారు. అలాగే ఈనెల 28న పుదిపట్ల, చింతమాకుల పల్లె, కాటిపేరి, కాగతి, దిగువపల్లెలో సమా వేశం ఉంటుందన్నారు.

ఘనంగా అగ్నిమారెమ్మ ఉత్సవాలు


పసుపు అలంకరణలో అమ్మవారు

కుప్పం: గుత్తార్లపల్లె గ్రామంలో శ్రీప్ర సన్న అగ్నిమారెమ్మ ఉత్సవాలు ఘనం గా జరుగుతు న్నాయి. శనివారం ఉదయం అమ్మవా రికి అభిషేకం నిర్వ హించి, పసుపుతో అలంకరించారు. సాయంత్రం కల్యాణ ోత్సవం కనుల పం డువగా జరిగింది. ఆదివారం ఉదయం వసంతోత్సవం, రాత్రి అగ్నిగుండ మహోత్స వం, పచ్చగెరిగ ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పుంగనూరు: ముఖ్యమంత్రి సహాయనిధి కింద వివిధ ప్రాంతాలకు చెందిన 13 మందికి రూ. 23.33 లక్షలు పంపిణీ చేసినట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎంపీడీఓ కార్యా లయంలో ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ చంద్రహాస్‌తో కలిసి లబ్దిదారులు యుక్తారెడ్డి, నారాయణ, అభిరామ్, లక్ష్మీదేవి, సుబ్ర మణ్యంరెడ్డి, సుప్రియ, వేణుగోపాల్‌కు రూ.15.25 లక్షల చెక్కులు పంపిణీ చేశారు. అలాగే మున్సిపల్ చైర్మన్ అలిమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్ర, మురళి, అంజాద్‌ఖా న్, బీబీజాన్, కవిత, ఫారుక్‌లకు రూ.7.48 లక్షల చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎం సీ చైర్మన్ నాగరాజరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, కౌన్సిలర్ కిజర్‌ఖాన్, మండల సచివా లయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి పాల్గొన్నారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు

రొంపిచెర్ల: వరి, టమాట, దోస పంటల్లో సస్యరక్షణ చర్యలు తీసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని చిత్తూరు జిల్లా వ్యవసాయ వసరుల కేంద్రం అధికా రిణి లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం మండలంలోని పెద్దమల్లెల, జొండ్లవారిపల్లె పంచాయతీల్లో పంట లను పరిశీలించారు. వరిలో అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లాజోల్ లీటరు నీటికి 6 గ్రాముల వంతున పిచికారి చేయాలన్నారు. దోస పంటలో బూజు తెగులు నివారణకు మెటలాక్సిల్, మాంకోజెబ్ లీటరు నీటికి 7 గ్రాముల చొప్పున పిచికారి చేస్తే మంచి ఫలితం ఉంటుందని తెలిపారు. అధిక ఎరువుల వాడా కాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి సుధారాణి, ఏఈఓ ఖాదర్‌వలీ ఉన్నారు.


దోస పంటను పరిశీలిస్తున్న లక్ష్మీ ప్రసన్న

సీఎం ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందాం

కుప్పంరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చీలేపల్లి రవి అన్నారు. శనివారం ద్రావిడ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో సమావేశ మయ్యారు. సీఎం విద్య, వైద్య రంగంలో ఎన్నడూ లేని మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. విద్యా ర్థులకు మంచి సౌకర్యాలతో కూడిన ఉచిత విద్య అం దిస్తున్నారని చెప్పారు. నిరంతరం రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి విద్యార్థులు మద్దతుగా నిల వాలని కోరారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ వేణుగో పాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జగదీష్, సంజీవరెడ్డి, బాబు, బాలాజీ, నరసింహులు పాల్గొన్నారు.


రిజిస్ట్రార్‌ను సత్కరిస్తున్న విద్యార్థి సంఘం నేతలు

గిరిజన బాలికల వసతి గృహం తనిఖీ

పుంగనూరు: గిరిజన సంక్షేమ బాలికల వసతి గృ హంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తిక్ అన్నారు. శనివారం మేలుపట్లలోని హాస్టల్‌ను ఆయన తనిఖీ చేశారు. భోజనం, వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మోటారు వాహనాల నిబంధన లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు విజయ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


గిరిజన హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి కార్తిక్

మల్దేపల్లెలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంప్


ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో విద్యార్థులు, అధ్యాపకులు

కుప్పం: స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో మల్దేపల్లె గ్రామంలో చేపడుతున్న ఎన్‌ఎస్‌ఎస్ కార్య క్రమంలో భాగంగా రెండో రోజు శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. వంద మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ జగన్నాథరావు, వైద్యులు శిల్ప, స్రవంతి, బరీష్, అధ్యాపకులు వెంకటరమణ, సుబ్బన్న, శ్రీనివాసులు, పద్మావతి పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



పలమనేరు: టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ, కుప్పంలో అవగాహన ర్యాలీ

పలమనేరు: ప్రధాన మంత్రి ముక్తభారత్ కార్యక్ర మంలో భాగంగా టీబీ రోగులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అపోలో ఫౌండేషన్ శనివారం స్థానిక లయన్స్ సేవా కేంద్రంలో పంపిణీ చేసింది. మొత్తం 131 మంది వ్యాధిగ్రస్తులకు ఐదు రకాల వస్తువులను అందజేసింది. వైద్యాధికారి మల్లికా ర్జున రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుప్పం: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భం గా శనివారం కుప్పం బస్టాండ్ ప్రాంగణంలో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యుడు జశ్వంత్ మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, గల్ల రావడం వంటి లక్షణాలు ఉంటే పరీక్షలు చేసుకోవాలని సూచిం చారు. టీబీ నిర్ధారణ అయితే 6 నెలల పాటు ప్రభుత్వం అందించే మాత్రలు వాడితే నయం చేసుకోవచ్చని తెలిపారు.

రాహుల్‌పై చర్య అప్రజాస్వామికం

శాంతిపురం: రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామిక చర్య అని జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కేశవరాజులు అన్నారు. బీజేపీ కక్షపూరిత రాజకీయాలు, మోదీ నియంతృత్వం తో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తెలిపారు. రాహుల్‌ను, కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక చౌకబారు నిర్ణయాలు తీసుకుంటు న్నారని విమర్శించారు.

కుప్పంలో నిరసన


కుప్పంలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుప్పం: దేశ వ్యాప్తంగా ప్రజాదరణ పొందిన రాహుల్ గాంధీపై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గు చేటని కాంగ్రెస్ నాయకుడు సురేష్‌బాబు అన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు.

త్వరితగతిన నిర్మాణ పనులు


పనులను పరిశీలిస్తున్న పీఓ

రొంపిచెర్ల: స్థానిక ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులను ఆర్‌వీఎం పీఓ పెద్దిరెడ్డి వెంకటర మణారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ ఏడాది జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తరగతి గదుల నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు చెల్లించాలని తెలిపారు. నాడు–నేడు పథకం లో రూ.2.47 కోట్ల నిధులను మంజూరు చేశామని చెప్పారు. ఆయన వెంట ఎంఈఓ హసన్‌బాషా, పీఆర్ డీఈ రాజేంద్ర, మీనాక్షి ఉన్నారు.